క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్‌ఎంవో డాక్టర్ లక్ష్మీతులసి, ఏడీ శ్రీనివాసకుమార్

మహారాణిపేట : కింగ్ జార్జి ఆస్పత్రిలో వేసవిని దృష్టిలో పెట్టుకుని మజ్జిగ, మంచినీటి చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్‌ఎంవో డాక్టర్ లక్ష్మీతులసి, కేజీహెచ్ అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ శ్రీనివాసకుమార్ పాల్గొని రోగులకు మజ్జిగ, మంచినీరు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్-2 నర్సింగ్ సూపరింటెండెంట్ డాక్టర్ కల్పనామౌళి, రమణమ్మ, చీఫ్ డైటీషియన్ హెచ్‌వీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పదిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు అభినందనలు



తేజను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ భగీరథ

అల్లిపురం : టెన్త్ పరీక్షల్లో నీలమ్మ వేపచెట్టు దరి ప్రియాంకాస్ విద్యోదయ హైస్కూల్ విద్యార్థులు శతశాతం ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ భగీరథ తెలిపారు. తమ పాఠశాల నుండి ఈ ఏడాది 291 మంది పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. వీరిలో వాసుపల్లి తేజ 600 మార్కులకు గాను 592 మార్కులు సాధించి స్కూల్ టాపర్‌గా నిలిచాడన్నారు. ఆదిత్య శర్మ, మహ్మద్ అర్కం 591, వైష్ణవి 590, 580 మార్కులకు పైగా 21 మంది, 570 మార్కులకు పైగా 39 మంది, 560 మార్కులకు పైగా 52 మంది, 550 మార్కులకు పైగా 76 మంది, 500 మార్కులకు పైగా 152 మంది విద్యార్థులు సాధించారన్నారు.

అభాగ్యుడికి ఆశ్రయం



దేవులపల్లి నరేష్‌ను రక్షించిన ఏయూటీడీ సిబ్బంది

అల్లిపురం : తల్లి చనిపోయి, తండ్రి ఆదరణకు దూరమైన వ్యక్తిని నిరాశ్రయ వసతి గృహ నిర్వాహకులు ఆదుకున్నారు. దేవులపల్లి నరేష్ (30) అనే వ్యక్తి తల్లి మరణించి, తండ్రి పట్టించుకోకపోవడంతో ముడసర్లోవ పుట్‌పాత్‌పై దీనస్థితిలో పడి ఉన్నాడు. మద్యానికి బానిసై, ఆహారం తీసుకోకపోవడంతో లేవలేని స్థితికి చేరుకున్నాడు. అతన్ని గుర్తించిన జీవీఎంసీ ఉద్యోగి అచ్యుతరావు ఏయూటీడీ కార్యదర్శి ప్రగడ వాసుకు సమాచారం అందజేశారు. దీంతో ఏయూటీడీ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. నరేష్‌ను టీఎస్సార్ కాంప్లెక్స్‌లోని నిరాశ్రయ వసతి గృహానికి బుధవారం తీసుకువచ్చి ఆశ్రయం కల్పించారు. అతని వివరాలు తెలుసుకున్న ఏయూటీడీకి చెందిన వాసు డి-అడిక్షన్ సెంటర్‌లో చేర్పి చికిత్స అందజేసేందుకు ప్రయత్నిస్తామన్నారు.

ఆకట్టుకున్న మహిళల కోలాటం



కోలాటం ఆడుతున్న మహిళలు

అల్లిపురం : బంగారుమెట్ట, శ్రీ రామ ఆంధ్ర యువజన సమాజం ఆధ్వర్యంలో శ్రీరామ నవమి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా బుధవారం సాయంత్రం మహిళలు ప్రదర్శించిన కోలాటం భక్తులను ఆకట్టుకుంది.

జగనన్నతోనే రామరాజ్యం

- ప్రత్యర్థుల ప్రలోభాలను తిప్పికొట్టండి
- 41వ వార్డు ప్రచారంలో బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్‌కుమార్
- బ్రహ్మరథం పట్టిన ప్రజలు



వృద్ధురాలితో మాట్లాడుతున్న బొత్స ఝాన్సీ



జ్ఞానాపురంలో ప్రచారం చేస్తున్న బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్‌కుమార్

కంచరపాలెం : జగనన్నతోనే రామరాజ్యం వస్తుందని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్న ఆయన ప్రజల హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ అన్నారు. బుధవారం 41వ వార్డు జ్ఞానాపురంలో కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కోడిగుడ్ల పూర్ణిమ, క్లస్టర్ ఇన్‌చార్జి కోడిగుడ్ల శ్రీధర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరించారు. సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకోవాలన్నారు. చంటి పిల్లల నుంచి పండు ముసలి వాళ్ల వరకు అందరికీ బాసట కల్పిస్తూ సీఎం జగన్ అనేక పథకాలకు రూపకల్పన చేసి ఆదుకుంటున్నారని తెలిపారు. ప్రతిపక్షాలు చేయలేని అనేక మంచి కార్యక్రమాలు జగనన్న పూర్తి చేసి చూపారన్నారు. బస్సు యాత్ర సందర్భంగా సీఎం జగన్ ఎక్కడికి వెళ్లినా జనం బ్రహ్మరథం పడుతున్నారని.. వైఎస్సార్‌సీపీ విజయానికి అదే సంకేతమన్నారు. జగనన్న రావాలి.. జగనన్న కావాలి అంటూ ప్రజలు నీరాజనాలు పలుకున్నారని తెలిపారు. ప్రచారంలో భాగంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల కరపత్రాలు ప్రజలకు అందించారు. రక్షణగిరి వద్ద వ్యాకులమాత ఆలయంలో ప్రార్థనలు చేశారు. స్థానికులు, వ్యాపారులను ఆత్మీయంగా పలకరించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైఎస్సార్‌సీపీ గెలుపునకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకుడు ద్రోణంరాజు శ్రీవత్సవ్, నాయకులు వేళంగి జీరావు, లియోజీరావు, పాత్రపల్లి సునీల్, మధు, ఆర్. శ్రీను, శ్యామ్, అన్నపూర్ణ, దేవి, ఈశ్వరి, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.



వార్డు నాయకులతో కలిసి ప్రచారం చేస్తున్న వాసుపల్లి వాసుపల్లి గణేష్‌కుమార్

ఓర్వలేకపోతున్న ప్రత్యర్థులు



వృద్ధురాలి దీవెనలు తీసుకుంటున్న వాసుపల్లి

జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకపోతున్న ప్రత్యర్థుల ప్రలోభాలను తిప్పికొట్టాలని బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. ప్రజలకు మంచి చేసి వారి ఆదరణ పొందాలి కానీ.. అడ్డదారుల్లో ప్రయత్నిస్తే ఉపయోగం లేదన్నారు. తమతో మమేకం అయిన జగనన్నను ప్రజలు తమ గుండెల్లో పెట్టుకున్నారని తెలిపారు.

సెయింట్ జోసెఫ్‌లో కొత్త కోర్సులు



కోర్సుల వివరాలు తెలియజేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ షైజీ

కంచరపాలెం : జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి బ్యాచులర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ తెలిపారు. ఈ మేరకు కళాశాల సెమినార్ హాల్లో బుధవారం కొత్త కోర్సుల బ్రోచర్‌ను ఆమె విడుదల చేశారు. డిగ్రీ స్థాయిలో బీఏ, బీఎస్సీ, బీబీఏ, బీకాం కోర్సులతో పాటు ఇంటర్ ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. విద్యార్థుల చక్కటి భవితకు ఈ కోర్సులు ఎంతగానో దోహదపడతాయని ఆమె తెలిపారు. తమ కళాశాల విద్యకు ఇస్తున్న ప్రాధాన్యతను అనుసరించి ఈ కోర్సులు అందజేస్తున్నామని, ఆసక్తి గల విద్యార్థినులు గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

కలిసి రాని పార్టీ శ్రేణులు

- పక్క నియోజకవర్గ నేతలతోనే వంశీ నామినేషన్
- డబ్బులిచ్చి జనాల తరలింపు

డాబాగార్డెన్స్ : డబ్బులిచ్చి మరీ జన సమీకరణతో విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ తన నామినేషన్ దాఖలు చేశారు. ఇప్పటికే నాన్ లోకల్ అభ్యర్థిగా వంశీకృష్ణ శ్రీనివాస్ ముద్ర పడ్డారు. ఆ ముద్ర నుంచి గట్టెక్కేందుకు నానా అవస్థలు పడుతూ తన నామినేషన్ కోసం పక్క వార్డుల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చారు. అక్కడితో ఆగక డబ్బులు విసురుతూ టీడీపీ వార్డు అధ్యక్షులు.. వార్డు నాయకులతో జనసమీకరణ చేయించడం విశేషం. స్థానికేతరులను నియోజకవర్గం నుంచి తరిమికొట్టాలని జనసేన పార్టీకి చెందిన పలువురు నాయకులు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. పార్టీ కోసం కష్టపడి పని చేసిన స్థానిక నేతలకు జనసేన మొండిచెయ్యి చూపింది. చెక్ బౌన్స్, ఆస్తుల అటాచ్‌మెంట్లు.. ఒక నియోజకవర్గంలో రెండు సార్లు ఓటమి చవిచూసిన వంశీకృష్ణ శ్రీనివాస్‌కు టికెట్ కట్టబెట్టడంతో ఇటు తెలుగుదేశం.. అటు జనసేన నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

పక్క నియోజకవర్గం నుంచి జనసమీకరణ..

నియోజకవర్గంలో తనకు వ్యతిరేక వర్గం నడుస్తోందని గ్రహించిన వంశీకృష్ణ పక్క నియోజకవర్గం నుంచి కార్యకర్తలు, తన అనుచరులను తెచ్చుకోవడంపై నియోజకవర్గంలో గల పలువురు విమర్శిస్తున్నారు. ఇదేం కర్మరా బాబు.. పక్క నియోజకవర్గం నుంచి జనాలను తీసుకురావడంలో ఆంతర్యమేంటని గుసగుసలు వినిపించాయి. ప్రత్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్‌ని మించిన ర్యాలీ తీసి నామినేషన్ వేయాలనుకున్న వంశీకృష్ణ అష్టకష్టాలు పడాల్సి వచ్చింది.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

అల్లిపురం : గుర్తు తెలియని వ్యక్తి కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు టూటౌన్ పోలీసులు తెలిపారు. సీఐ బి.తిరుమలరావు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20వ తేదీన ఆర్టీసీ కాంప్లెక్స్‌లోని ప్లాట్ ఫారమ్-1పై 60 సంవత్సరాల వ్యక్తి అనారోగ్యంతో అపస్మారక స్థితిలో ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు అతన్ని కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతు అతడు ఈ నెల 22వ తేదీ రాత్రి 10.30కు మరణించాడు. అతను 5 అడుగుల 8 అంగులాల ఎత్తు, ఛామన ఛాయ రంగు, క్రీమ్ కలర్ షర్ట్, లైట్ సిమెంట్ కలర్ ఫ్యాంట్ వేసుకుని ఉన్నట్లు తెలిపారు. అతని వద్ద మరే ఇతర ఆధారాలు లేవని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు 9440904716, 9908956095 ఫోన్ నంబర్లలో తెలియజేయాలని కోరారు.

వైఎస్సార్‌సీపీలోకి జనసేన యువకులు



పార్టీలో చేరిన 35వ వార్డు జనసేన యువకులతో వాసుపల్లి



వాసుపల్లికి మద్దతు తెలుపుతున్న తెలక కమ్యూనిటీ సంఘం నాయకులు

జగదాంబ : జనసేన పార్టీకి చెందిన యువకులు, ఉత్తరాంధ్ర తెలక సంఘం నాయకులు బుధవారం రాత్రి జీవీఎంసీ 35వ వార్డు ఇన్‌చార్జి కనకరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ జనసేన విధి విధానాలు నచ్చక పార్టీ నుంచి బయటికి వచ్చి వాసుపల్లి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరామన్నారు. అలాగే ఉత్తరాంధ్ర తెలక సంఘం ప్రెసిడెంట్ పెద బాబు తదితరులు వాసుపల్లి గెలుపునకు మద్దతుగా పార్టీలో చేరామన్నారు.

మలేరియా తగ్గుముఖం

- సత్ఫలితమిచ్చిన ప్రభుత్వ చర్యలు
- నేడు ప్రపంచ మలేరియా దినోత్సవం



వివరాలు వెల్లడిస్తున్న నోడల్ అధికారి ఉమావతి, జిల్లా మలేరియా అధికారి తులసీరాజ్

మహారాణిపేట : దోమ కాటు ద్వారా వ్యాప్తి చెందే మలేరియా వ్యాధి విశాఖలో తగ్గుముఖం పట్టింది. గత ఏడాదితో పోలిస్తే కేసుల సంఖ్య గణనీయంగా తగ్గింది. మలేరియా నివారణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, సకాలంలో మందుల పంపిణీ, పరిసరాల పరిశుభ్రతపై అధికారులు కల్పిస్తున్న అవగాహన వల్ల వ్యాధి తగ్గుముఖం పట్టింది. ప్రతి ఏడాది ఏప్రిల్ 25వ తేదీన ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 'మరింత సమానమైన ప్రపంచం కోసం మలేరియాపై పోరాటాన్ని వేగవంతం చేయడం' అనే నినాదంతో ఈ వ్యాధిపై పోరాటం చేస్తున్నట్లు బుధవారం నిర్వహించిన సమావేశంలో మలేరియా అధికారి తులసీరాజ్ తెలిపారు.

నివారణ చర్యలు..

ఈ వ్యాధి నివారణపై జిల్లా మలేరియా శాఖ అవగాహన కల్పిస్తోంది. దోమలు పెరిగే ప్రదేశాలు లేకుండా చూసుకోవడం, నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, వాటర్ ట్యాంక్‌లపై మూతలు సరిగా ఉండేటట్లు చూసుకోవడం, ప్లాస్టిక్ టబ్స్, పాత టైర్లు, కొబ్బరిబొండాలు, వాడకంలో లేని రుబ్బురోళ్లలో నీరు నిల్వ లేకుండా చూసుకోవడం ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చు. మస్కిటో కాయిల్స్, రిపల్లెంట్స్, ఒడోమస్ వంటివి వాడి ఈ వ్యాధి బారిన పడకుండా రక్షించుకోవచ్చని అధికారులు తెలిపారు. జాగ్రత్తలతోనే ఈ వ్యాధిని రూపుమాపాలని పేర్కొన్నారు.

28న వేపాకులతో భువనేశ్వరీదేవికి అధివాసం



భువనేశ్వరి అమ్మవారు

డాబాగార్డెన్స్ : విశాఖ జిల్లా ఆరిపాక పంచాయతీ, సబ్బవరంలో వెలసిన భువనేశ్వరీదేవికి ఈ నెల 28న వేపాకులతో అధివాస మహోత్సవం నిర్వహించనున్నట్లు అమ్మవారి ఆరాధన పీఠం నిర్వాహకుడు మురళీకృష్ణ తెలిపారు. పీఠంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28న నిర్వహించనున్న అధివాస మహోత్సవానికి పెద్ద ఎత్తున భక్తులు తరలి రావాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ నాయకుల ఇంటింటి ప్రచారం

- వైఎస్సార్‌సీపీ నేతల విస్తృత ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న పార్టీ ఎన్‌ఆర్‌ఐ కో ఆర్డినేటర్ పిల్లి సంతోష్ తదితరులు



లక్ష్మీనగర్‌లో ప్రచారం చేస్తున్న వాసుపల్లి తనయుడు సూర్య



39వ వార్డులో ప్రచారం చేస్తున్న కొల్లి సింహాచలం

అల్లిపురం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్టీలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. బుధవారం వైఎస్సార్‌సీపీ నాయకులు వార్డుల్లో ప్రచారం చేశారు. ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. వాసుపల్లి గణేష్‌కుమార్ కోడలు వాసుపల్లి రాశి కూడా ప్రచారంలో పాల్గొన్నారు.

బోర విజయలక్ష్మి ఆధ్వర్యంలో..

నీలమ్మ వేపచెట్టు అమ్మవారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్‌పర్సన్ బోర విజయలక్ష్మి, బల్లిగిరి దేవాలయం మాజీ ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఆడారి వెంకట మహేష్ ఆధ్వర్యంలో బంగారమ్మ మెట్ట, వివేకానందకాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఆర్. శ్రీనివాసరావు, మంగం పార్వతి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

పచ్చిరిపల్లి రామారావు ఆధ్వర్యంలో..

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పచ్చిరిపల్లి రామారావు, ఎం.రమేష్ ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం చేశారు. వారితో పాటు వాసుపల్లి రాశి పాల్గొని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్యకర్తలు, బూత్ ప్రెసిడెంట్లు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో..

వార్డు నాయకుడు బొడ్డేటి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ప్రచారంలో వాసుపల్లి గణేష్‌కుమార్ కోడలు వాసుపల్లి రాశి పాల్గొన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీగా బొత్స ఝాన్సీని, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు.



నీలమ్మ వేపచెట్టు వద్ద నుంచి ప్రచారం ప్రారంభించిన బోర విజయలక్ష్మి తదితరులు

సాయంత్రం జరిగిన ప్రచారంలో సింగపూర్ ఎన్ఆర్ఐ కో ఆర్డినేటర్ పిల్లి సంతోష్ పాల్గొని ప్రచారం చేశారు. పార్టీ ప్రచార కార్యదర్శి పాల శ్రీహరిరెడ్డి, కణితి బ్రహ్మం, కొడమంచిలి శ్రీను, పిల్లి శివ, పాల్తేటి శివ తదితరులు పాల్గొన్నారు.

30వ వార్డులో..

మహారాణిపేట : జీవీఎంసీ 30వ వార్డు కార్పొరేటర్ కొడూరు అప్పలరత్నం బుధవారం వార్డులో విస్తృత ప్రచారం చేశారు. వార్డు బాయ్స్ కాలనీ, కాము వీధి, రాములవారి వీధి తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ఎంపీగా బొత్స ఝాన్సీ, ఎమ్మెల్యేగా వాసుపల్లి గణేష్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పెంటపల్లి సత్యనారాయణ, దశమంతుల చిన్ని తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారం..

జగదాంబ : సంక్షేమం, అభివృద్ధికి ఓటేద్దామని నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్‌కుమార్ తనయుడు వాసుపల్లి సూర్య అన్నారు. బుధవారం వార్డు ఇన్‌చార్జి అలపన కనకరెడ్డి ఆధ్వర్యంలో జీవీఎంసీ 35వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాష్ట్రం అంతా జగన్‌మోహన్‌రెడ్డి ప్రభంజనం వీస్తుందన్నారు. మళ్లీ జగనన్ననే ముఖ్యమంత్రిని చేసుకోవాలన్నారు. తన తండ్రి ఇంట్లో కంటే బయట ప్రజలతోనే ఎక్కువ సమయం ఉంటారన్నారు. ఎంపీగా బొత్స ఝాన్సీని, అన్ని వర్గాల నాయకులతో కలిసి మెలిసి ఉండే వాసుపల్లిని గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

39వ వార్డులో..

జీవీఎంసీ 39వ వార్డు ఇన్‌చార్జ్ కొల్లి సింహాచలం బుధవారం వార్డులో కోటవీధి, కదరి దానప్పవీధి, అంబుసారంగవీధి ప్రాంతాల్లో వార్డు నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో వైఎస్సార్‌సీపీ దూకుడు..

డాబాగార్డెన్స్: జీవీఎంసీ 31వ వార్డులో మండల అధ్యక్షుడు దొడ్డి బాపూ ఆనంద్ ఆధ్వర్యంలో బుధవారం గొల్లలపాలెం, శెట్టిబలిజ సంఘం, లలితా కాలనీ, డాబాగార్డెన్స్, ఎల్లమ్మతోట, బొడ్డునాయుడుతోట, కనకలవీధి ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో రమణారెడ్డి, శ్రీదేవి, రాము మాస్టారు, రాంబాబు, శ్రీను, సుందరం, మోహన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

36వ వార్డులో..

జీవీఎంసీ 36వ వార్డులో కార్పొరేటర్ మాసిపోగు మేరీజోన్స్ బుధవారం చెంగల్రావుపేట ద్వారం వారి వీధి తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమంలో వార్డు నాయకుడు మాసిపోగు రాజు, స్థానికులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

జీవీఎంసీ 29వ వార్డు పరిధి ప్రకాశరావుపేట, కన్నయ్యపేట తదితర ప్రాంతాల్లో మండల అధ్యక్షుడు పీతల వాసు బుధవారం పెద్ద ఎత్తున ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో కనకల ఈశ్వర్, నీలాపు లక్ష్మి, బుల్లెట్ రవి, కోరాడ సురేష్, బెవర మహేష్, అడపా శివ, తమ్మినేని శ్రీనివాస్, గండి అప్పలరాజు, డొప్ప సూరి, ఎర్రా బుజ్జి, సీహెచ్ చిన్నారావు, కోరాడ సంతోష్, గుమ్మడి చంద్రమౌళి, నడుపూరి రాజు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

37వ వార్డులో..

37వ వార్డులో ఆ వార్డు కార్పొరేటర్ చెన్నా జానకీరామ్ వార్డు పరిధి పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను ఓటు అభ్యర్థించారు.



ప్రచారంలో పాల్గొన్న వాసుపల్లి కోడలు రాశి, ఊర్వశి, ప్రసాద్ తదితరులు




33వ వార్డులో ప్రచారం చేస్తున్న వాసుపల్లి రాశి, రమేష్ తదితరులు




30వ వార్డులో ప్రచారం చేస్తున్న కోడూరు అప్పలరత్నం తదితరులు




31వ వార్డులో ర్యాలీ నిర్వహిస్తున్న మండల అధ్యక్షుడు బాపూ ఆనంద్



చెంగల్రావుపేట ద్వారం వారి వీధిలో ప్రచారం చేస్తున్న మాసిపోగు మేరీజోన్స్



37వ వార్డులో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ చెన్నా జానకీరామ్



29వ వార్డులో ప్రచారం చేస్తున్న మండల అధ్యక్షుడు పీతల వాసు

పోలీసుల అదుపులో ఉక్కు కార్మిక నాయకులు



గాజువాక పోలీస్ స్టేషన్‌లో కార్మిక నాయకులు

ఉక్కునగరం : కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పర్యటన నేపథ్యంలో ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులను పోలీసులు బుధవారం అదుపులోకి తీసుకున్నారు. అనకాపల్లి బీజేపీ ఎంపీ అభ్యర్థి సి.ఎం.రమేష్ నామినేషన్ కార్యక్రమానికి రాజ్‌నాథ్ సింగ్ వచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కూర్మన్నపాలెం దీక్ష శిబిరంలో నిరాహార దీక్ష చేస్తున్న వారిని పోలీసులు బలవంతంగా గాజువాక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సుమారు 200 మంది పోలీసులు, సీఐఎస్ఎఫ్ సిబ్బంది వచ్చి, శిబిరంలో ఉన్న నాయకులు డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, యు.రామస్వామి, మసేనురావు, పి.శ్రీనివాసరాజు, సతీష్, వేణుగోపాల్, సూర్యనారాయణ, వి.ప్రసాద్, కె.అప్పారావు, రామకోటిలను అదుపులోకి తీసుకున్నారు. రాజ్‌నాథ్ సింగ్ పర్యటన అనంతరం వారిని విడుదల చేస్తామని పోలీసులు తెలిపారు.